# చేరికల జోష్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు భారీగా సాగుతున్నాయి. ఎమ్మెల్యేల సమక్షంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువకులు గురువారం భారీగా చేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు.

**బీఆర్‌ఎస్‌లోకి జోరుగా సాగుతున్న వలసలు**



ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మోత్కూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్‌ఎస్ వికారాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆనంద్
- పార్టీలో చేరిన మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు



ఆనంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

ధారూరు, నవంబర్ 23 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ పార్టీ వికారాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. గురువారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆనంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉమ్మడి ప్రభుత్వాల పాలన హయాం లో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. కానీ.. కేసీఆర్ సీఎం అయిన తర్వాత సెగ్మెంట్ అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని.. రూ. వందల కోట్ల నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. మరో సారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో అనంతయ్య, నవాజ్, శ్రీశైలం, నగేశ్ నాయక్, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు దేవేందర్‌నాయక్, గ్రామ ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు రాజూనాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.


## ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

- బీఆర్‌ఎస్ పార్టీ పరిగి అభ్యర్థి, ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన మోత్కూర్ గ్రామానికి చెందిన బీజేపీ, అయినాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు

దోమ, నవంబర్ 23 : ప్రతిపక్షాల అమలు కానీ మాటలను నమ్మొద్దని.. సబ్బండ వర్ణాల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ పరిగి అభ్యర్థి, ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మోత్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మల్లేశం, ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు యాదయ్య, భీమయ్య, శ్యామయ్య, శ్రీనివాస్, నర్సింహతో పాటు మరో పదిమంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా మండలంలోని అయినాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డె పెద్ద వెంకటయ్య, లక్ష్మి, చిన్న వెంకటయ్య, పద్మమ్మ, తిరుమలయ్య, రాములమ్మ తదితరులు గ్రామ మైనారిటీ నాయకుడు మున్వర్‌అలీ, బీఆర్‌ఎస్ నేత రుక్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, గోపాల్‌గౌడ్, నాయకులు ఎర్ర అంజిలయ్య, భీమయ్య, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

శంకర్‌పల్లి, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని కొండకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమారు 50 మంది యువకులు ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే అమలు కానీ హామీలను నమ్మొద్దన్నారు. సబ్బండ వర్ణాల అభ్యున్నతికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మరో సారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ గోపాల్, రాజు రఘునందన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కొండగల్ గ్రామానికి చెందిన యువకులు



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కోస్గి మున్సిపల్‌లోని నాల్గో వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు

## కోస్గి మున్సిపల్‌లో కాంగ్రెస్ ఖాళీ

- బీఆర్‌ఎస్‌లో చేరిన నాల్గోవార్డుకు చెందిన 50 మంది హస్తం పార్టీ నాయకులు, కార్యకర్తలు

కోస్గి, నవంబర్ 23 : కోస్గి మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతున్నది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో భారీగా చేరుతున్నారు. అందులో భాగంగానే గురువారం కోస్గి మున్సిపల్‌లోని నాల్గోవార్డు నుంచి కాంగ్రెస్‌కు చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు కోస్గిలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారులో రాజు, వెంకటయ్య, మొగులయ్య, లక్ష్మయ్య, అశోక్, అంజిలయ్య, కృష్ణయ్య, కుర్మయ్య, మల్లయ్య, గోపాల్, రాములు తదితరులున్నారు. కార్యక్రమంలో గంగిరెడ్డి, శ్రీను, ఎర్రకష్టప్ప పాల్గొన్నారు.

## ఓట్ ఫ్రమ్ హోమ్

- తాండూరు నియోజకవర్గం, కులకచర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకున్న 80 ఏండ్లుపైబడిన వృద్ధులు, దివ్యాంగులు



తాండూరు : ఇంట్లోనే ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధుడు

తాండూరు, నవంబర్ 23: వజ్రాయుధమైన ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ఈసారి ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే 80 ఏండ్లుపైబడిన వృద్ధులు, దివ్యాంగులు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఇంటి నుంచే ఓటును వినియోగించుకునే అవకాశం కల్పించింది. తాండూరు నియోజకవర్గంలో 24 మంది ఇందుకోసం దరఖాస్తు పెట్టుకోగా గురువారం 19 మంది ఇంటి నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అవసరమైన ఏర్పాట్లను తాండూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. మిగిలిన ఐదుగురిలో ఒకరు మృతి చెందగా.. నలుగురు శుక్రవారం ఓటు వేయనున్నారు.

### కులకచర్లలో..

కులకచర్ల, నవంబర్ 23 : మండలంలోని కులకచర్ల, ముజాహిద్‌పూర్, పుట్టపహాడ్, చౌడాపూర్, మరికల్, చాకల్‌పల్లి గ్రామాల్లోని కదల్లేని వృద్ధులు, దివ్యాంగు లు తమ ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల అధికారులు పురందాస్, శ్రీనివాస్ చేశారు. కార్యక్రమంలో కులకచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగం

పెద్దేముల్ : ఓట్ ఫ్రమ్ హోమ్ విధానం ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్ మహేశ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన చావులీ బాయి, కేతావత్ రాములు ఇరువురు అంగవైకల్యంతో బాధపడుతుండగా ఎన్నికల సిబ్బంది వారి ఇండ్లకు వెళ్లి హోమ్ ఓటింగ్ విధానంలో వారు ఓటు హక్కును వినియోగించుకోగా ఎన్నికల సిబ్బంది వీడియో తీశారు. కార్యక్రమంలో ఎన్నికల సెక్టోరియల్ ఆఫీసర్ శివకుమార్, పరిశీలకుడు రాజానరేందర్, ఆర్‌ఐ రాకేశ్, పోలీస్ కానిస్టేబుల్ సబీల్‌అహ్మద్ పాల్గొన్నారు.



కులకచర్లలో వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన కేంద్రం